4. పరముండ ధర నీ సభలన్ – నూతనముగ – స్థిరపర్చి బలపర్చుము = సరసముగ నాశీర్వచనము – ల్విరివిగా నొసంగుచున్ నూ – తన సహోదర ప్రియుల సమితిని – మరియుఁ జేర్చుము నీ సభలలో ॥ఘనదేవ॥

5. కరుణాళ యీవత్సరము – క్రైస్తవ బడుల – ధరణిబ్రబలఁ జేయుమా = సరిగ సుపాధ్యాయులందరి – మరి మరీ దీవించు ప్రభువా – స్థిరముగా పరమార్థములు బా – లురకు గరపుచునుండఁ జేయుము ॥ఘనదేవ॥

6. భాసురంబుగ పరలోక – ప్రకాశుఁడా – దాసబృందములన్ గావు = వాసిగా నరలోకము నని –వాసులగు మీ దాసులందరి – దోషరాసిని ద్రోసి నీ కృప – జూపుచును రక్షించు మనిశము ॥ఘనదేవ॥

– గొల్లపల్లి అంద్రెయ్య

## 603 క్రొత్త సంవత్సరము

రా –కాంభోజి తా –త్రిపుట

క్రొత్త యేడు మొదలు బెట్టెను – మన బ్రతుకునందుఁ = క్రొత్త మనసు తోడ మీరు – క్రొత్త యేటఁ బ్రభుని నేవఁ – దత్తర పడకుండఁ జేయు–టుత్తమోత్తమంబుఁ జూడఁ ॥క్రొత్త॥

1. పొంది యున్న మేలు లన్నియుఁ – బొంంకబు మీఱ –డెందమందు స్మరణ జేయుఁడీ = యిందు మీరు మొదలు బెట్టు – పందెమందుఁ గెల్వ వలయు – నందముగను రవినిఁబోలి – నలయకుండ మెలయకుండఁ ॥క్రొత్త॥

2. మేలు సేయఁ దడ వొనర్పఁగా – మీరెఱుఁగునట్లు – కాలమంత నిరుడు గడ చెఁగా = ప్రాలుమాలి యుండకుండ – జాల మేలు సేయవలయుఁ – జాల జనముల కిమ్మాను – యేలు నామ ఘనతకొఱకుఁ ॥క్రొత్త॥

3. బలము లేని వార మయ్యును – బల మొంద వచ్చుఁ – గలిమి మీఱఁ గర్త వాక్కున = నలయకుండ నలగకుండ మోద మొంది – బల మొసంగు సర్వవిధుల –నెలమి మీ రొనర్చుచుండఁ ॥క్రొత్త॥



4. ఇద్దరిత్రి నుండు నప్పుడే – యీశ్వరుని జనులు – వృద్ధిబొందఁ జూడ వలయును = బుద్ధి నీతి శుద్ధులందు – వృద్ధినొంద శ్రద్ధఁ జేయ – శుద్ధు లైన వారిలోఁ ప్ర – సిద్ధు లగుచు వెలుఁగ వచ్చుఁ ॥క్రొత్త॥

5. పాపపంక మంటినప్పుడు – ప్రభు క్రీస్తు యేసు – ప్రాపుఁ జూరి మీరు వేఁడ గా = నేపుమీఱఁ దనదు కరుణఁ – బాప మంతఁ గడిగివేసి – పాపరోగ చిహ్న లన్ని – బాపివేసి శుద్ధిఁ జేయుఁ ॥క్రొత్త॥

–పులిపాక జగన్నాథము

# వీడ్కోలు

## 604 ప్రభువు మీతో నుండుగాక

రా –తిలక్కా మోద్ (చాయ : యేసునాధకథా) తా –ఆది

దైవప్రేమ మనలనెపుడు బంధించుగా – దివిని భువిని దీన జనులను దిరముగా కాపాడుగా ॥

1. పరమతండ్రి గద్దెముందట ప్రార్థనల్ మరిజేతుము – పలు విధముల మార్గములలో ప్రభువే తోడైయుండుగా ॥దైవ॥

2. నిత్యప్రభువు సత్యసేవను నిరతమును మదినుంతుము – నిలిచియుందుము క్రీస్తుకొరకై నిత్యసేవక జనముగా ॥దైవ॥

3. మనము విడిచి వెళ్లునపుడు మదిని కల్గును వేదన – మనసు హృదయము కలిసియుండగ మరల గలియుదు మెచ్చటో ॥దైవ॥

4. జనక తనయ పరిశుద్ధాత్మకు జయము మహిమయు ఘనతయు – ఆదినుండి యిపుడు యెపుడు అవని పరమున జెల్లుగా ॥దైవ॥

– ఎ.చార్లెస్ కిన్సింగర్

## 605 వీడ్కోలు శుభములు

రా –శంకారాభరణము తా –ఆది

స్తోత్రము సేయరే – సోదరులార మన – యాత్మలతోఁ దండ్రిన్ = ధాత్రిని మన పర – మాత్ముని వాక్కులు – స్తోత్రములోఁ గలిపి ॥స్తోత్రము॥

1. ఇచ్చట ప్రేమల – కిదియే కడవరి – వచ్చియున్న దేమో = అచ్చట మన మం – దఱముఁ గలిసికొని – యానందింతుముగా ॥స్తోత్రము॥